క్లుప్తంగా

జాతీయ జెండాల పంపిణీ



మహదేవపూర్: మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో శనివారం జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, అనిల్, రాజు, రమేష్, మహేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

'చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..'

కాళేశ్వరం: మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై మహదేవపూర్ మండల బీఆర్‌ఆర్‌ఎస్ పార్టీ మహిళ ఎంపీటీసీలు చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్‌పార్టీ ఎంపీటీసీలు మంచినీళ్ల దుర్గయ్య, ఆకుతోట సుధాకర్, మడక తిరుమల, మహిళ నాయకులు లేతకరి రమ్య వేర్వేరు ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఎంపీపీపై అవిశ్వాసం పెట్టి వీగిపోవడంతో ప్యాకేజ్ మిస్ అయిందని, దీంతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై బురద జల్లుతూ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే అన్నారు.

అర్హులందరికీ ఇవ్వాలి

చిట్యాల: అర్హులందరికీ దళిత బంధు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దొడ్డి కిష్టయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ఎమ్మెల్యేలకు నచ్చిన గ్రామాలకే ఇస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు పథకం పేరుకే తప్ప అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

'బీఆర్‌ఎస్ నుంచి గతంలోనే బహిష్కరణ'

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం అన్నారానికి చెందిన వి.రాజశేఖర్‌రెడ్డిని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ల ఆదేశాలతో నెల కిందటనే బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బహిష్కరించారని వెన్నపురెడ్డి మల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొనఆనరు. కాంగ్రెస్‌పార్టీకి తొత్తుగా ఉంటు బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నాడన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో మళ్లీ చేరాడని పేర్కొన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయం చేయాలని, నీతిమాలిన రాజకీయాలు చేయొద్దన్నారు.

శంకుస్థాపన



వెంకటాపురం(కె): మండలంలోని వీఆర్‌కేపురంలో డ్రైయినేజీ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ పాయం రమణ శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 2.20 లక్షలతో పనులు చేపట్టినట్లు జెడ్పీటీసీ తెలిపారు. సర్పంచ్ పూనెం శ్రీదేవి, దామోదర, మురళి, శివాజీ, రమణయ్య, కన్నయ్య, రాంబాయి ఉన్నారు.

కలిపాకలో వైద్యశిబిరం



వెంకటాపురం(కె): మండలంలోని కలిపాక గ్రామంలో స్థానిక వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఉండాలని సూచించారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం

వెంకటాపురం(కె): రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాథరావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్ ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీజేపీ గ్రామస్థాయి నుంచి బలోపేతం అవుతుందన్నారు. ప్రతీ బూత్ సభ్యుడు ఓటర్లను కలిసి ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. దుర్గ, సరిత, హేమ సుందర్, లక్ష్మిశేఖర్, కిషన్, నవీన్, వెంకటేశ్వర్లు, సాయి, వెంకటేష్, నరేందర్ ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీడీఏ, ప్రధాన కూడళ్లలో స్థానిక రెండో ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాలను తనిఖీ చేపట్టారు. వాహన పత్రాలు లేని వాహనచోదకులకు జరిమాన విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీస్‌లు ఉన్నారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి



మొగుళ్లపల్లి: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



ఆముదాలపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

మొగుళ్లపల్లి: ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.19 లక్షల 50 వేలతో నూతనంగా నిర్మించిన డాక్టర్స్ క్వార్టర్స్‌ను, కొర్కిశాల గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో రూ.2 కోట్ల 5 లక్షలతో నిర్మించిన ఇంటర్ తరగతి గదులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. అనంతరం 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖలో గతంలో కంటే ఎంతో మార్పు వచ్చిందన్నారు. విద్య రంగంపై సీఎం కేసీఆర్ దూరదృష్టితో సకల హంగులతో కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలసి భోజనం చేశారు. తమ పాఠశాలకు ఉన్నత సదుపాయాలు కల్పించినందుకు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, డీఈఓ రామ్‌కుమార్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, తహసీల్దార్ రాణి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ప్రజల మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో శుక్రవారం పల్లె నిద్ర చేశారు. అలాగే శనివారం ఉదయం కమటపూర్‌లో పాటు ఆముదాలపల్లి గ్రామంలో పర్యటించారు. ప్రజల జీవన స్థితిగతులను తెలుసుకున్నారు. గ్రామంలో బౌతు రాజును స్వయం ఉపాధి కల్పనలో గానుగ నూనె సహజ సిద్ధంగా తయారు చేసే విధానాన్ని ఎమ్మెల్యే తిలకించారు. బీఆర్‌ఎస్ మండల రూరల్ కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపత్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేశ్‌గౌడ్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ, సర్పంచ్ రమాదేవి పాల్గొన్నారు.

మల్హర్‌రావు సేవలు మరువలేనివి

మల్హర్: మారుమూల ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన మల్హర్‌రావు సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జిల్లా జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. మల్హర్‌రావు జయంతి సందర్భంగా శనివారం కొయ్యూర్ సెంటర్‌లోని మల్హర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు మాట్లాడారు. ఆనాడు సర్పంచ్‌గా మల్హర్‌రావు మండల అభివృద్ధికి బీజం వేశారని గుర్తుచేశారు. కొయ్యూరు నాగులమ్మ ఆలయం నుంచి తాడిచర్ల వరకు రోడ్డు నిర్మాణం కోసం అధికారులను ఎదిరించారన్నారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేసిన కొమురం భీం స్ఫూర్తితో మల్హర్‌రావు ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అడవులు అడ్డంగా ఉన్నా రోడ్ల నిర్మాణం చేయించిన నాయకుడని కొనియాడారు. మల్హర్‌రావును స్ఫూర్తిగా తీసుకొని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాలుగేండ్లలో మండల రూపు రేకలు మార్చినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేను దాదాపు 40 ఏళ్లు ఓట్లు వేసి గెలిపిస్తే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రస్తుతం పల్లె నిద్ర చేస్తూ ఎం సాధిస్తారో తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్, మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మండల నాయకులు వాల యాదగిరిరావు, తాజోద్దిన్, మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, సర్పంచ్‌లు లింగమూర్తి, కుమారస్వామి, మండల కోప్షన్ సభ్యుడు అయ్యూబ్‌ఖాన్, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మల్హర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పుట్ట మధు

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు



పతాకావిష్కరణ చేస్తున్న ప్రవీణ్‌కుమార్

భూపాలపల్లి అర్బన్: ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలను జిల్లా కేంద్రంలో ఎస్టీ బాలికల కళాశాల హాస్టల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోత్కు ప్రవీణ్‌కుమార్ హాజరై ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరం బెనరస్ విశ్వవిద్యాలయంలో దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పడినటువంటి మొట్టమొదటి విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ చదువు కోసం పోరాడు చదువుతూ పోరాడు అనే నినాదంతో విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ యూనివర్సిటీలను రద్దుచేసి ఉన్న యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. నాయకులు పోతుల పవన్, రాధిక, వైష్ణవి, జంపాల రమేష్, పవన్, రమేష్, గణేష్, సుస్మిత, లావణ్య, స్వప్న, సుమలత పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల విచారణ

కాటారం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తులపై అధికారులు శనివారం విచారణ ప్రారంభించారు. మండలంలోని మేడిపల్లి, నస్తూర్‌పల్లి, వీరాపూర్ గ్రామపంచాయతీల నుంచి వచ్చిన దరఖాస్తులపై అధికారులు ఇంటింటా తిరిగి విచారణ చేపట్టారు. నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఆర్ఐ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులతో కలిసి బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించారు. దరఖాస్తుదారుల వివరాలు, ఖాళీ స్థలం, ఇతర ధ్రువీకరణపత్రాలు, లబ్ధిదారుడి స్థితిగతులపై వివరాలు సేకరించి నమోదు చేసుకొన్నారు. గృహలక్ష్మి పథకం కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు అధికారులు తెలిపారు.

టేకుమట్ల: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే శనివారం ప్రారంభమైనట్లు తహసీల్దార్ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ద్వారకపేట, పెద్దంపల్లి, గుమ్మడవెల్లి, ఎంపేడు గ్రామాల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి జిల్లా అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. సర్వేలో డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలు ఉన్నారు.

రేగొండలో..

గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే రేగొండ మండలంలో మొదలైనట్లు తహసీల్దార్ సత్యనారాయణస్వామి తెలిపారు. మండలంలోని రాయపల్లి, జగ్గయ్యపేట, గూడెపల్లి, పెద్దంపల్లి గ్రామాల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు.



మహదేవపూర్: సర్వే నిర్వహిస్తున్న అధికారులు



టేకుమట్ల: ద్వారకపేటలో..



కాటారంలో..

మహదేవపూర్: మండలంలోని పెద్దంపేట గ్రామంలో శనివారం గృహలక్ష్మి దరఖాస్తుదారుల సర్వే నిర్వహించినట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ కృష్ణ తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన గంగనావేని శంకరయ్య తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో శంకరయ్యతో కలిసి 2007లో పదవ తరగతి చదువుకున్న మిత్రులు బాధిత కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మిత్రులు క్యాతం కుమారస్వామి, గువ్వ సాగర్, నోముల వేణు, రంజిత్, రాజ్ కుమార్, సతీష్, వాసు, నగేష్, నరేష్, శ్రీకాంత్, రాజు, తదితరులు ఉన్నారు.



చిట్యాల: ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

కొర్కిశాలలో..

మొగుళ్లపల్లి: మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన రేణిగుంట్ల రామమ్మ, గడ్డం హరికృష్ణ, నాగుల రాధ, ఇప్పకాయల స్వామి, మండల కేంద్రానికి చెందిన మోరే హంస రెడ్డి, చెక్క సమ్మయ్య, బండారి అఖిల్, మేర రాము ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

భూమి ఆక్రమించుకోవడం అన్యాయం

వాజేడు: ఆదివాసీల భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. మండలంలోని అరుణాచలపురం (జి)లోని 69/1 ఖాతా నెంబర్ 99లో గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన ఇరుప వెంకటనర్సమ్మ పట్టా భూమిని శనివారం పరిశీలించారు. 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వెంకటనర్సమ్మ పట్టా భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల అండదండలు, ఆర్థి బలంతో పాటు అధికారుల అండదండలు ఉన్నట్లు ఆరోపించారు. అన్యాయంగా తమ వరి పంటను ధ్వంసం చేసిన గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆదివాసీల భూమిని ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బుచ్చయ్య, సతీష్, బాలాజీ, సునీల్ ఉన్నారు.



భూమిని పరిశీలిస్తున్న సతీష్

వరద బాధితులకు సరుకుల పంపిణీ



ఎస్ఎస్‌తాడ్వాయి : సరుకులు పంపిణీ చేస్తున్న విద్యార్థులు



ఏటూరునాగారంలో..

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని మేడారం, ఎల్బాక, పడిగాపూర్ గ్రామాల్లోని వరద బాధితులకు హైదారాబాద్‌కు చెందిన కొంపెల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మాట్లాడుతూ మేడారంలోని వరద బాధిత కుటుంబాలకు కాజీపేటలోని ఫాతిమానగర్ సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్, మాంట్‌ఫోర్ట్ పాఠశాలల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వంద మంది వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఏటూరునాగారం: మండలంలోని దొడ్ల, కొండాయి గ్రామాలకు చెందిన 250 మంది వరద బాధితులకు మానవ కల్యాణ్ సేవా సమితి(కాచిగూడ) హైదరాబాద్, ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ ఆధ్వర్యంలో శనివారం చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా బాధితులకు దుప్పట్లు, టార్పాలిన్ కవర్లు పంపిణీ చేశారు. అలాగే స్టీల్ సామాను, ఇతర దుస్తులు అందించారు. ఒక్కొక్కరికి రూ.3వేల విలువ చేసే కిట్లను అందించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాద రావు వెల్లడించారు.

మరమ్మతులు చేపట్టాలి



నవాబుపేట పాఠశాలను పరిశీలిస్తున్న ఓదెలు

చిట్యాల: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న ప్రహరీలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని కూలిపోయాయని వాటిని త్వరితగతిన మరమ్మతులు చేయించాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నేరెళ్ల ఓదేలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన నవాబుపేట, మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల (వెలుగు) పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలకు ప్రహరి లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి అర్బన్: ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నేటి(ఆదివారం) నుంచి ఊరూర గ్రామ బాట నిర్వహించనున్నట్లు ఆప్ మండల అధ్యక్షుడు మంత్రి రాకేష్, యువజన విభాగం జిల్లా ఇన్‌చార్జ్ కొండ్ర సాయితేజ తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలో గ్రామ బాట వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదిన్నార సంవత్సరాలు అవుతున్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం గ్రామ బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, రవి, డేవిడ్, అఖిల్, మహేష్, సాజిత్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెండో ఏఎన్ఎంల సమ్మె



ములుగు రూరల్: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రెండో ఏఎన్ఎంలు చేపట్టిన నిరసన శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న రెండవ ఏఎన్ఎంలను ప్రభుత్వం పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకురాలు పాయం సరోజన, సుజాత, వజ్ర, సూర్యకాంతం, పావని, సమ్మక్క, కవిత, లక్ష్మీ, మమత, ఆదిలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, శోభ రాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కృషి

మహాముత్తారం: మండలంలో పరిపాలన సౌలభ్యం కోసం చిన్న గ్రామపంచాయతీల ఏర్పాటుకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణి ద్వారా ప్రభుత్వానికి విన్నవించి కృషి చేస్తున్నట్లు మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం చిన్న గ్రామ పంచాయతీలు, చిన్న మండలాలు, చిన్న జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే మండలంలోని మహాముత్తారం గ్రామ పంచాయతీ నుంచి కోణంపేట, దొబ్బలపాడు, పోలంపల్లిని ఒక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా కనుకునూర్ గ్రామపంచాయతీ నుంచి గద్దలపల్లి, బోర్లగూడెం గ్రామపంచాయతీ నుంచి గాజరాంపల్లి, మీనాజీపేట నుంచి కిష్టాపూర్, జీలపల్లి నుంచి లింగాపూర్, పర్లపల్లిని కలిపి గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని అన్నారు. కొర్లకుంట నుంచి లంబాడితండా, నాయకపోడుకాలని కలిపి ఒక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు, నాయకులు బాలాజీనాయక్, జగన్‌నాయక్, బాపుగౌడ్, రవినాయక్, దేవ్‌సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజిరెడ్డి

ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలి

ములుగు : తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పీసీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా నాయకుడు ధన్‌రెడ్డి ఆదిరెడ్డి, స్టీరింగ్ కమిటీ నాయకుడు రావుల రమేష్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించామని, కానీ ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీ పాలనలో పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయ్యిందని విమర్శించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెల 1 వ తేదిన వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గొప్ప సమ్మారావు, వాసుదేవరెడ్డి, సమ్మయ్య, నరేంద్రకుమార్, వెంకటస్వామి, రవీందర్, సమ్మయ్య, లక్ష్మయ్య ,వెంకటస్వామి, తిరుపతయ్య, లక్ష్మీ నారాయణ, పాపారావు, శంకర్, పురుషోత్తంతో పాటు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రావుల రమేష్